క్లుప్తంగా

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

వలిగొండ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దయాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వేములకొండలో రైతు సంఘం మండల మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంబటి అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా నారిగా యాదయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎలగందు అంజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడ సుదర్శన్, సీపీఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, సలిగంజి వీరస్వామి, ఎల్లంకి మహేష్, ఆకుల శ్రీను, పగిడి వెంకటయ్య, బీమగాని శ్రీను, సుదర్శన్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కల్యాణ మహోత్సవం



భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న అర్చకులు

వలిగొండ : మండలంలోని మాందాపురంలోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో కలెక్టర్ హనుమంత రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సోలిపురం సాగర్ రెడ్డి, పలుసం నవీన్, కుసంగి స్వామి, కుసంగి రాములు, దేశపాక బాబు, శివ పాల్గొన్నారు.

తాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

ఆత్మకూరు(ఎం): గ్రామాల్లో తాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీడీఓ రాములు నాయక్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో గుర్తించిన పనులను నిర్వహించాలన్నారు. సమావేశంలో సూపరింటెండెంట్ ఎ. లోకేశ్వర్‌రెడ్డి, ఎంపీఓ పద్మావతి, ఏపీఓ బి. రమేష్, ఈసీ శ్రీనువాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



లావణ్య

ఆత్మకూరు(ఎం): మండల తహసీల్దార్‌గా వి. లావణ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. భువనగిరి ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓ విధులు నిర్వహి స్తున్న ఆమెను తహసీల్దార్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఇక్క డ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన రవికుమార్ సెలవుపై వెళ్లారు.

సాగు నీరందించాలని వినతి

చౌటుప్పల్ : పిలాయిపల్లి కాలువ ద్వారా గ్రామాల్లోని గొలుసుకట్టు చెరువులు నింపి రైతాంగానికి సాగు నీరందించాలని కోరుతూ పలువురు సీపీఎం నాయకులు బుధవారం నీటిపారుదల శాఖ ఈఈ మనోహర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, చీరిక సంజీవరెడ్డి, ఆకుల ధర్మయ్య, చీరిక అలివేలు, పొట్ట శ్రీనివాస్, దోనూరి నర్సిరెడ్డి, ఎండి.పాష, కొండె శ్రీశైలం, పల్లె మధుకృష్ణ, వెంకట్‌రెడ్డి, దాసు, కిష్టయ్య, జంగారెడ్డి, నందీశ్వర్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే దృష్టి పెట్టాలి

యాదగిరిగుట్ట: ఆలేరు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టి పెట్టాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ సాక్షిగా బీర్ల అయిలయ్య దేశ ప్రధాని నరేంద్రమోదీపై చేసిన అసత్య ఆరోపణలకు ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఆ తర్వాత దేశంలో ఉన్న సమస్యలపై మాట్లాడాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జిల్లా భానుచందర్, ఉపాధ్యక్షులు బంధారపు మల్లేష్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యం, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు బుచ్చిబాబు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుదుగు రాజిరెడ్డి, నల్ల వాసుదేవారెడ్డి, రంగ సత్యం, నల్ల వెంకట్‌రెడ్డి, బెలిదే అశోక్, భాస్కర్‌రెడ్డి, సురేష్, వాల్మీకి అజయ్, దేవా, శివరాత్రి శ్రీశైలం ఉన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

భువనగిరిటౌన్ : పట్టణంలోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి విద్య సంస్థల అధినేత డాక్టర్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, ఇంతియాజ్ అహ్మద్, ఇస్తియాక్ అహ్మద్, ఎండీ కామ్రాన్ హుస్సేన్ ఎండీ.ముఖ్తా పాల్గొన్నారు.

చేనేత రంగానికి మొండి చేయి

మోత్కూర్: రాష్ట్ర బడ్జెట్‌లో చేనేత రంగానికి ప్రభుత్వం మొండి చేయి చూపిందని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మాట్లాడుతూ ఎన్నికల ముందు చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయలని డిమాండ్ చేశారు.

ప్రమాదకరంగా మూలమలుపులు

- కానరాని ప్రమాద హెచ్చరిక బోర్డులు
- తరచూ జరుగుతున్న ప్రమాదాలు



గుడిబావి చౌరస్తా వద్ద ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు



మైసిరెడ్డిపల్లి సమీపంలో..

బొమ్మలరామారం : మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారుల్లోని మూలమలుపులు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. మూలమలుపులను గుర్తించే విధంగా కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ఎక్కడ మూల మలుపులు ఉన్నాయో తెలియక వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. రోడ్ల వెంట కంపచెట్లు విపరీతంగా పెరిగి పలు గ్రామాల్లో రహదారులు మూసుకుపోతున్నాయి. దీంతో ముందు నుంచి వచ్చే వాహనాలు కనబడకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మలుపుల వద్ద జరిగే ప్రమాదాల్లో వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రధానంగా మండలంలోని పెద్ద పర్వతాపూర్ గ్రామ శివారులో గల మెట్టు మైసమ్మ ఆలయం సమీపంలోని మూలమలుపు ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ మార్గం నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. మూలమలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతూ ఉన్న ఎవరూ పట్టించుకోవడం లేదు. రంగాపూర్ చెక్ పోస్ట్ వద్ద, మండల కేంద్రంలోని గుడిబావి చౌరస్తా వద్ద మూలమలుపుల వద్ద ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు లేవు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని మైసిరెడ్డి పల్లి గ్రామ రోడ్డు మూల మలుపు వద్ద ఇసుక మేట వేసి ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి కింద పడిపోయిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మూలమలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు ఏపుగా పెరిగిన కంపచెట్లను తొలగించేలా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



మూల మలుపుల వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు. మూలమలుపుల వద్ద ప్రమాదాలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

– మైలారం జంగయ్య, రంగాపూర్

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి



మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే మార్గాల్లో ఉన్న మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. మండల కేంద్రంలోని గుడిబావి చౌరస్తా వద్ద ద్విచక్రవాహనదారులు తరుచూ అదుపుతప్పి కిందపడిపోతున్నారు. వేగ నియంత్రణకు చర్యలు తీసుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. మైసిరెడ్డిపల్లి మూల మలుపు వద్ద టర్నింగ్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

– బండి మహేష్ గౌడ్, బొమ్మలరామారం

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించొద్దు

- కలెక్టర్ హనుమంతరావు



పేషెంట్‌తో మాట్లాడుతున్న కలెక్టర్

వలిగొండ : విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. బుధవారం వలిగొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్లతో పాటు రోగుల, మందుల స్టాక్ రికార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వైద్యసేవలు ఎలా అందుతున్నాయని తెలుసుకున్నారు. విధులకు హాజరుకాని సీనియర్ అసిస్టెంట్, ఫార్మసిస్టుకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెరుగైన సేవలు అందజేసి ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. సకాలంలో విధులకు హాజరుకావాలని స్పష్టం చేశారు. ఆస్పత్రికి వచ్చిన రోగులను ప్రైవేట్‌కు పంపితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఆస్పత్రిలో ప్రసవాలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, వైద్యాధికారి స్వర్ణలత తదితరులు ఉన్నారు.

పార్లమెంట్ ముట్టడిని విజయవంతం చేయాలి

భువనగిరిటౌన్ : అఖిల భారత యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ నెల 25వ నిర్వహించనున్న పార్లమెంట్ ముట్టడిని జయప్రదం చేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జ్ దుబ్బాక చంద్రిక పిలుపునిచ్చారు. బుధవారం యువజన కాంగ్రెస్ జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం పథకం తీసుకురావడంపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎలిమినేటి సురేష్, సందీప్, మహేష్, శ్రీను, అనిల్, రమేష్, నరేష్ రెడ్డి, శివ పాల్గొన్నారు.

త్రోబాల్ పోటీల్లో గురుకుల విద్యార్థిని ప్రతిభ

రామన్నపేట: మండలంలోని జనంపల్లి బాలికల గురుకుల పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి ఝెలుగు శ్రీ లక్ష్మీచందన ఈ నెల 16న హైదరాబాద్‌లోని అనురాగ్ ఇంజనీరింగ్ మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఆమె పాల్గొని ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికై ంది. ఈ నెల 28,29,30 తేదీల్లో చతీష్‌ఘడ్ రాష్ట్రం బిలాయిపూర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో ఆమె పాల్గొననుంది. బుధవారం విద్యార్థిని శ్రీలక్ష్మీచందనను కాంగ్రెస్ నాయకుడు గంగుల వెంకటరాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టి సంతోష్‌కుమార్‌లు సన్మానించారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై సంబరాలు



భువనగిరి టౌన్: మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



యాదగిరిగుట్టలో..

భువనగిరిటౌన్ : అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ పట్టణ కేంద్రంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ, బట్టు రామచంద్రయ్య, జనగాం పాండు, లక్ష్మణ్, కిరణ్, రచ్చ శ్రీనివాస్, బర్రె సుదర్శన్ ,కోళ్ల భిక్షపతి, కృష్ణ, సిర్పంగ శివలింగం, సుభాష్, బండారు శివశంకర్, కనుకుంట్ల రమేష్ , బట్టు మహేందర్, బుగ్గ దేవేందర్, ఇంజ మహేష్, సురేష్, నరికడప మధు, మహేష్, దర్గాయి గణేష్, జాలిగం హరిశివప్రసాద్, సాయి, కరీం, శివ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ఎమ్మార్పీఎస్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు మంద శంకర్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బూడిద జానీ, మండల అధ్యక్షుడు ఆకారపు లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ బూడిద సురేందర్, గోపి నాగరాజు, వద్దిగల్ల రాజు, సీనియర్ నాయకులు బొల్లారం నాగరాజు, బూడిద కుమార్, నగేష్, వద్దిగల్ల ప్రశాంత్, గణేష్, నవీన్, చంటి, శ్రీకాంత్, కరుణాకర్, వంశీ, మచ్చగిరి పాల్గొన్నారు.

మోటకొండూర్: అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని చాడ, ముత్తిరెడ్డిగూడెం గ్రామాల్లో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, ఆడెపు విజయ, ఆడెపు శ్రీనివాస్, యాదగిరి, పాండు, ఉప్పలయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల చంద్రస్వామి, నాయకులు పందుల భిక్షపతి, మందుల లింగస్వామి, గురుకు యాదగిరి, గజెల్లి పవన్, దుర్గ నారాయణ పాల్గొన్నారు.

మోత్కూర్: అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మెంట నగేష్, పల్లె భిక్షం, పురుగుల నరసింహ, మెంట నరసింహ, కురెల్ల శ్రీరాములు, గద్దం లక్ష్మయ్య, మోత్కూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రానిపల్లి సందీప్, అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, గద్దం సోమ నర్సయ్య, జంగా సైదులు, బుషిపాక రమేష్, మెంట పక్కీర్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం సంబురాలు జరుపుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, శ్రావణ్, దేవేందర్, నర్సింహ, కిష్టయ్య, యాదయ్య, వెంకటేష్, గంగారాములు, సాయిలు, కృష్ణ, గౌతమ్, శంకర్, గణేష్, లింగస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్ నిర్మాణం

- డీఈఓ సత్యనారాయణ




రామన్నపేట: వేడుకల్లో పాల్గొని మాట్లాడుతున్న డీఈఓ సత్యనారాయణ

రామన్నపేట : తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్ నిర్మితమవుతుందని పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య, జిల్లా విద్యాశాఖాధికారి కె.సత్యనారాయణ అన్నారు. బుధవారం వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మహనీయుల జీవిత చరిత్రలను చదివి స్ఫూర్తి పొందాలన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు హాల్‌టికెట్లు, పరీక్షల ప్యాడ్లు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మాక్‌అసెంబ్లీ పలువురిని ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయుడు టి.సురేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన వేడుకల్లో మాజీసర్పంచ్ కూరెళ్ల నర్సింహాచారి, ఎంఈఓ జి.జ్యోతీ, ఏపీసీ చైర్మన్ కె.ఉదయరాణి, బోగోజు గోవర్ధనాచారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలంలోని ఇంద్రపాలనగరం, జనంపల్లి, కక్కిరేణి ఉన్నత పాఠశాలల్లో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఇంద్రపాలనగరం హైస్కూల్ విద్యార్థులకు డీఈఓ కె.సత్యనారాయణ హాల్‌టికెట్లు అందజేసి పరీక్షల సమయంలో తీసుకోవాల్సి జాగ్రత్తలను వివరించారు. కక్కిరేణి, జనంపల్లి పదవ తరగతి విద్యార్థులకు రామన్నపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.విజయమధవి, కె.శేఖర్, హన్మంతరావు, బీమిడి ఉపేందర్‌జీ, ఏపీసీ చైర్మన్ చిల్ల ప్రభావతి పి.భాస్కర్‌రావు, గోవర్దనచారి పాల్గొన్నారు.


ఉత్తమ ఫలితాలు సాధించాలి : ఎంఈఓ

భూదాన్‌పోచంపల్లి : విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంఈఓ పి. ప్రభాకర్ అన్నారు. బుధవారం మండలంలోని జూలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు యాకరి రేణుక నర్సింగ్ రావు, పాటి సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పోచంపల్లి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని, పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు వనం అనూష పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని జలాల్‌పూర్ జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు పగిడిపల్లి నిర్మలజ్యోతి, సీఆర్‌పీ కొండోజు విశ్వరూపం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : వెల్లంకి జెడ్పీ ఉన్నత పాఠశాలలో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు



భూదాన్‌పోచంపల్లి : జూలూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేత



భువనగిరి : విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న కరుణ్



భూదాన్‌పోచంపల్లి : దాతలు అందజేసిన పరీక్ష ప్యాడ్లతో విద్యార్థులు

భువనగిరి : మండలంలోని బొల్లేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం రావి ప్రతిభారెడ్డి పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలంలోని బండసోమారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు బీఆర్‌ఎస్ కూనూరు గ్రామ శాఖ అధ్యక్షుడు పాశం మహేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. మండలంలోని రాయగిరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అండాలు, ఉపాధ్యాయులు హరినాథ్‌రెడ్డి, ప్రభాకర్, అలీ షరీఫ్, విజయ, కిరణ్‌కుమార్, అనురాధ, భాస్కర్, అనిత, కనకయ్య, వీరారెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని వంకమామిడి జెడ్పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థుకలకు బుధవారం జేటెక్ ఇండియా ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, జామెట్రీ బాక్స్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధినేత డాక్టర్ కస్తూరి శివప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు ఎండీ మహమూద్ అలీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోత్కూర్: మోత్కూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పల్లెర్ల కళ్యాణి వెంకన్న గుప్త బుధవారం పెన్నులు, జామెట్రీ బాక్సులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు అరవిందరాయుడు, అంజయ్య, రాంప్రసాద్ పాల్గొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ లక్ష్మీనరసింహ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్ రెడ్డి , రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు సత్యనా, మెట్టు మంగేష్ , ముప్పా వెంకటరెడ్డి, బుస్సా రవి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని నేలపట్ల, కుంట్లగూడెం గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బీఎస్‌ఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ , ప్రధానోపాధ్యాయులు గిరిధర్, వి.ఎలిజిబిత్, ఉపాధ్యాయులు అశోక్, కె.పురుషోత్తంరెడ్డి, సుజన, అరుణలత, హందూమతి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి జెడ్పీ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు బుధవారం శ్రీఆద్యా ఫౌండేషన్ చైర్మన్ మాలోత్ వినోద్ నాయక్ పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో నందరాజ్ గౌడ్, లక్ష్మణ్ నాయక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రి, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం



మోటకొండూర్ : సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మోత్కూరు: అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పట్టణఅధ్యక్షుడు గుండగొని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మలిపెద్ది మల్లారెడ్డి, రాచకొండ బాలరాజు, మందుల సురేష్, అన్నెపు పద్మ, సుంకిషాల అనిల్, బయ్యని రాజు, గుండు శ్రీను, పల్లపు సమ్మయ్య, పాడిచెడు మధు, పాలడుగు భాగవంత్, రాగిబావి రాంపక రాము తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లులను ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి ఆధ్వర్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ చేడె చంద్రయ్య, నాయకులు చిరంజీవి, బాలెంల సైదులు , బొమ్మగాని లక్ష్మయ్య, పాశం సత్యనారాయణ, మందుల సోమన్న , బాలెంల సురేష్, వివిధ గ్రామాల కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షలు, కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు బొమ్మగాణి అంజమ్మ, బాలరాజ్, దాసరి వీరలక్ష్మి , వినోద, భూవమ్మ పాల్గొన్నారు.

మోటకొండూర్: అసెంబ్లీలో బీసీ వర్గీకరణ బిల్లు ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్‌రెడ్డి , మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగపురం మల్లేష్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కొంతం మోహన్ రెడ్డి, భాస్కరుణి రఘునాథరాజు, శ్రీనివాస్, తండ పాండురంగయ్య గౌడ్, బాల్ధ రామకృష్ణ, శీల బాలకృష్ణ, బోయిని ఝాన్సీ, బొట్ల కవిత, వంగాల మల్లేష్‌గౌడ్, బుగ్గ కొమురయ్య పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యానికి నివాళి



భువనగిరి టౌన్ : మల్లు స్వరాజ్యం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఐద్వా ప్రతినిధులు

భువనగిరిటౌన్ : పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో బుధవారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, ఐద్వా నాయకురాలు సునీత , మంజుల, కర్ణ, లక్ష్మి, శోభ, పావని, పద్మ , పల్లవి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దోనూరు నర్సిరెడ్డి, బూరుగు కృష్టారెడ్డి, పాష, రాగీరు కిష్టయ్య, పల్లె మధుకృష్ణ, తడక మోహన్, పొట్ట శ్రీను, కొండె శ్రీశైలం, చీరిక సంజీవరెడ్డి, అలివేలు, రాఘవరెడ్డి, దాసు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్ : మండలం పాలడుగు గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు మల్లు స్వరాజ్యం వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యుడు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, కొంపల్లి గంగయ్య, సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, దడిపల్లి సైదులు, నవనీత పాల్గొన్నారు.

డిమాండ్‌కు అనుగుణంగా వస్త్రాలు ఉత్పత్తి చేయాలి

చౌటుప్పల్ : మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా వస్త్రాలను ఉత్పత్తి చేయాలని మాజీ ఎంపీపీ చిక్కా నర్సింహ, మాజీ మార్కెట్ చైర్మన్ బడుగు మాణిక్యం అన్నారు. చౌటుప్పల్ చేనేత సహకార సంఘం 49వ వార్షిక, 63వ సాధారణ మహాసభను బుధవారం పర్సన్ ఇన్‌చార్జ్ కందగట్ల భిక్షపతి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశాల్లో గుర్రం రవీందర్, గోశిక చక్రపాణి, గుర్రం నర్సింహ్మా, గోశిక నర్సింహ్మా, బడుగు అంజయ్య, గోశిక నర్సింహ, అంజయ్య, రాపోలు శ్రీరాములు, ప్రభాకర్, గోశిక ధనుంజయ్య, వాసుదేవ్, రాములు పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

చౌటుప్పల్ రూరల్: మండలంలోని దండుమల్కాపురం గ్రామ పరిధిలోని ఆంథోళ్ మైసమ్మ ఆలయ హుండీని బుధవారం లెక్కించారు. మొత్తం 13,76,523 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్.మోహన్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి, పరిశీలకురాలు ఎం.వెంకటమ్మ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం



ర్యాలీ నిర్వహిస్తున్న బీసీ విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు

భువనగిరి : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగోర్ల మోదిరాందేవ్ అన్నారు. బడ్జెట్‌లో విద్యా రంగానికి తగ్గించి నిధులు కేటాయించారని ఆరోపిస్తూ బుధవారం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడ్ల మహాలింగం, అనిల్, మధు, నిహల్, సిద్దార్థ, వాసు, మణికంఠ, రమాదేవి పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

అడ్డగూడూరు : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీఓ శంకరయ్య అన్నారు. మండల కేంద్రంలోని మంగమ్మగూడెంలో సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు భోజనశాలను, వంట గదులను పరిశీలించారు. ఆయన వెంట ప్రిన్సిపల్ విజిన తదితరులు ఉన్నారు.

గురుకుల పాఠశాల తనిఖీ

మోత్కూర్ : మున్సిపల్ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను బుధవారం స్పెషల్ ఆఫీసర్, జిల్లా పశు వైద్యాధికారి పి.జానయ్య బుధవారం తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, వంటగది, పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శారద, వైస్ ప్రిన్సిపల్ యస్.వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

భువనగిరిటౌన్ : పట్టణంలోని మీనానగర్ లో గల సర్వే నంబర్ 963 పీర్ల కొట్టం ఇనామ్ భూమిలోని 2000 గజాల స్థలాన్ని ఇంటి నంబర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వెంటనే దానిపై విచారణ జరిపి రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని కోరుతూ బీఆర్‌ఎస్ పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ రామలింగంకు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో యండీ బుర్హానుద్దీన్, శేఖ్ మజహర్‌పాషా, ముతహార్‌మసూద్, అమ్జద్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.